# పిరికివాడు

జయధీర్-తిరుమలరావ్


**ఆకాశంతో వేగుచుక్క వెలిగింది. దూరంగా పక్షుల కిలకిలారావాలు వినిపిస్తున్నాయి. వినువీధిలో అక్కడక్కడ మబ్బుముక్కలు ప్రయాణిస్తున్నాయి. ఉండి ఉండి చల్లనిగాలి రివ్వున వీస్తూంది.**

గోపాల్ వాచీ చూసాడు. నాలుగుంపావు ఐంది. మద్రాసు రైలు ఉదయం ఐదు గంటలకుంది. ఆటోలో స్టేషన్ పోవడానికి ఎంతలేదన్నా అరగంట కావాలి !

అతని మనస్సంతా పద్మపైనే ఉంది. ఈపాటికి లేచి ఉండాల్సింది. కాని అటువంటి జాడలేమాత్రం కనుపించడంలేదు. తాను నిన్న పగలే వచ్చాడు హైదరాబాదు నుండి. ఈరోజే గుంటూరి హాస్పిటల్లో డాక్టరుగా జాయినవ్వాలి. తను వచ్చినప్పటి నుండి పద్మ రెండుసార్లే కనుపించింది. ''బాగున్నావా బావా!'' అంది తాను వచ్చినప్పుడు, మంచినీళ్ళు అందిస్తూ. అప్పుడే కనుపించింది ఆమె ముఖంలో ఏదో వెలితి.

రెండోసారి కనుపించినప్పుడు తనతో ఏదో మాట్లాడాలని ప్రయత్నించింది. కాని తల్లి అడ్డు రావడంతో విరమించుకుంది. తాను కూడ పద్మతో మాట్లాడాలనుకున్నాడు. ఈ మధ్య ఉద్యోగ ప్రయత్నాల్లో పడి, ఇంటిపట్టు నుండక, ఇంట్లో వీలు చిక్కక అసలే మాట్లాడలేదు. సైగలతో తప్ప తల్లి చండశాసనురాలు. పద్మతో తాను మితిమీరి ప్రవర్తిస్తున్నాని, లోకం కోసమైనా భయపడాలని బలవంతంగా దూరం ఉంచింది తల్లి సుందరమ్మ.

మావయ్య బ్రతికున్న రోజుల్లో — తమకన్నా మంచి స్థితిలో ఉన్నప్పటి నుండి పద్మకి తనంటే ప్రేమ. వయసుతోపాటు ఆ వలపు కూడ క్రొత్త అందాలు సంతరించుకుంది.



పద్మ తండ్రి జబ్బుపడి చనిపోయిం తర్వాత తన చెల్లెలు, ఆస్థిని, కోడల్ని ఇంటికి తీసుకువచ్చి తనే చూస్తానన్నాడు గోపాల్ తండ్రి రంగనాథం, తండ్రి పోయాడన్న బాధను ఇక్కడ మరిచింది పద్మ.

ఆస్థి లెక్కలు అడుగలేదు. లాభాల ప్రసక్తే తీసుకురాలేదు. పెట్టింది తిన్నది, ఉన్నది కట్టింది. ఎప్పటికైనా గోపాలానికి చెందాల్సిన ఆస్థేకదా అనుకుంది మనసులో పద్మ తల్లి.

తనకు దూరంగా ఉంచేందుకే పినతండ్రి ఇంటికి తల్లి బిడ్డల్ని పంపింది. కాని పద్మ మాత్రం వెంటనే వచ్చేసింది. అత్తయ్య అక్కడే వుండిపోయింది. లోకం అనుకునే మాటలు తాను విన్నాడు. తల్లి చేసే అన్యాయాలకు బాధ అనిపించినా ఏం చేయలేక పోయాడు. తమ పెళ్లి జరిగింతర్వాత హాయిగా ఉద్యోగంచేస్తూ అత్తయ్యతో సహా వేరేదగ్గర కాపురం చేయవచ్చుఅనుకున్నాడు.

ఇప్పుడు ఉద్యోగం దొరికింది. తన కలలు ఫలించబోతున్నాయి. తల్లికి భయపడే పద్మ లేవలేదేమో అనుకున్నాడు. ఇంత వరకూ పద్మకి చేయూవని, చేయికలపని ప్రయాణం జరుగలేదు.

పద్మకి ఎన్నో విషయాలు చెప్పాలి. ముఖ్యంగా ఉత్తరం వ్రాయమని అడ్రసివ్వాలి. ఎలా? అమ్మతో మాట్లాడే నెపం మీద లోనికి నడిచాడు. అటువైపు ముఖం పెట్టి మంచంపై భుజాలవరకూ కప్పుకుని పడుకున్న పద్మ కనిపించింది. ఆ గదిలో లైటు వెలగటం లేదు. ప్రక్క గదిలోని లైటే కాస్త వెలుగు నిస్తూంది. చిన్నగా శబ్దం చేశాడు. ఐనా లేవలేదు.

టిఫిన్ డబ్బా తీసుకొచ్చి, ''అంతా సర్దేసుకున్నావా ? ఇంకేమైనా వుందా ? పద'' అంటూ వచ్చింది. మళ్లీ తనగదిలోకి దారితీశాడు, ఇంకా ఐదారు నిముషాలు మాత్రమే ఉంది.

''పద్మా లేవలేదా?'' డైరీని సూట్ కేసులో వేస్తూ తల్లివైపు చూడకుండా అన్నాడు.

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17



ఆరంభించండి
మీ దినచర్యను
ashish®



ఎగుమతి నాణ్యత
గల బ్రష్‌లుతో
3 సైజులలో
లభిస్తాయి.

* పెద్దలకు
* పిల్లలకు
* పసిపిల్లలకు

కాంపాక్ట్ టూత్‌బ్రష్‌గూడా

ASHISH MFG. COMPANY
WADALA, BOMBAY 400 031

ఏజంట్లు: స్పాకోసేల్స్ ప్రై. లిమిటెడ్
విజయవాడ—మద్రాసు.

## పిరికివాడు

"లేవాలనుంటే తెలివొస్తుంది—హాయిగా పడుకుంది. దానికేం మహారాణి!" కటువుగా అంది.

"బావా! నీ డైరీ అత్తయ్య చదివితే నన్ను నిలువునా చీరేస్తుంది. ఈ కొన్ని రోజులైనా హాయిగా ఉండనీ. జాగ్రత్తగా దాయి" ఎప్పుడో అన్న పద్మ మాటలు గుర్తొచ్చి నవ్వుకోబోయాడు. సుందరమ్మ బయటకు వెళ్లిపోయింది.

పద్మకి ఒళ్ళు బాగోలేక పడుకుంది కాబోలు. లేపి ఎలా మాట్లాడాలి? వెంటనే వో ఐడియా స్ఫురించింది. చిన్న కాగితం మీద తన అడ్రస్ రాసి "వెంటనే ఉత్తరం రాయకపోతే నన్ను చంపుకుతిన్నట్టే" అని రాసి బయటకు వచ్చాడు. సుందరమ్మ వంటింట్లో వుంది. పద్మ మంచందగ్గరకు వచ్చి చేత్తో తట్టాడు. లేవలేదు. వంటింట్లోంచి సుందరమ్మ వస్తున్నట్లు అనిపించింది. నుదుటిమీద ముద్దించుకుని, గుండెల వద్ద చీటి పెట్టి గబుక్కున వెనుదిరిగాడు. తలుపు దాటుతూ పద్మ లేచిందేమోనని చూసాడు. అలాగే నిశ్చింతగా పడుకుంది. కలలు కంటూంది కావచ్చు ననుకున్నాడు.

సూట్‌కేస్ లాక్‌చేసి రెడీ అయ్యాడు. మనసులో మాత్రం పద్మ లేచి వస్తుందేమో నని ఆశగా ఉంది. గుండెల్లో బాధ పొడుస్తుంది. "వెళ్లొస్తా"నని బయటకు నడిచాడు. "వెళ్ళగానే ఉత్తరం రాయి. బద్ధకంతో రాసిన ఉత్తరాన్ని పోస్టుచేయకుండా ఉండకు. ఆఁ!" అంది తల్లి.

"వాడికది అలవాటేగా ఎన్నిసార్లు చెప్పినా లాభంలేదు." నిష్ఠూరంగా అన్నాడు రంగనాథం.

"లేదు నాన్నా! డ్యూటీలో జాయినవ్వగానే ఏకంగా టెలిగ్రాం ఇచ్చేస్తాలే!" అన్నాడు.

గేటుదాటుతూ మరోసారి ఇంట్లోకి చూసాడు. పద్మ రాలేదు. అలవాటుగా చేయి లేచింది. గేటుదగ్గరి మామిడిచెట్టు ప్రక్కనుండి పద్మరూపం వచ్చి షేక్‌హాండ్ ఇచ్చినట్లు, చేయెత్తి ఊపినట్లు ఫీలయ్యాడు. పద్మ స్పర్శ అతనిలో నరాలను జివ్వుమనిపించింది. భారంగా అడుగులేస్తూ ముందుకు సాగిపోయాడు బాధగా.

ట్రైన్ దిగి ఆటోలో తనకు కేటాయించబడిన క్వార్టర్‌లోకి చేరాడు. స్నానించి, బట్టలేసుకుని తన ఫైల్ తీసుకుని సర్టిఫికెట్లు చూసుకున్నాడు. జాయినింగ్ ఆర్డర్‌కోసం సూట్‌కేస్ పాకెట్లు వెదికాడు. చిన్న కవర్ తగిలింది. తీసి చూసాడు, పద్మ రాసిన ఉత్తరం అది.

బావా,

నీతో ఎంతో మాట్లాడాలనుకున్నా. కాని అత్తయ్య నీడలా కాచుకుంది. నీవేమో ఉద్యోగపు గందరగోళంలో నావైపే చూడకుండా ఐనావు. బావా! నువ్విప్పుడు డాక్టరివిగదూ! ఎక్కువగా శారీరకంగా వచ్చే మార్పులే చూస్తావు. మనస్సులో చెలరేగే మార్పు చూడకుండా అయ్యావు. అత్తయ్య నీడన బక్కచిక్కలేదని తృప్తిపడి ఉంటావు. అత్తయ్య నాతో ఆడవద్దన్నది. ఆడలేదు. మాట్లాడవద్దన్నది. మాట్లాడలేదు. కాని మన మూగసైగలు అర్థం చేసుకునే హృదయంలేనిది కాబట్టి మనకే అటంకం లేకపోయింది. అప్పుడప్పుడు నాపేర ఉత్తరాలు రాసేవాడివి అత్తయ్య రాయొద్దని చెప్పకముందే ఆపేసావు. ఇదంతా నామీద ప్రేమ లేక చేసావని కాదు బావా! ప్రేమ ఉండే అత్తయ్య నన్నేమైనా అంటుందేమోనని భయపడ్డావు. తాను చెప్పినట్టే నువ్వు నడుచుకుంటున్నావని, అన్నిటికి తలూపుతున్నావన్న బలం వచ్చింది. నువ్వు తనకు భయపడుతున్నావని తెలిసినప్పటినుండి నన్ను ఇంకా నీచంగా చూడటం మొదలుపెట్టింది. అత్తయ్యను గౌరవించడం నా విధి. భయభక్తులతో నోరు మెదిపేదాన్నికాదు. నన్ను తిట్టింది. మాకొచ్చే నాలుగు డబ్బులు పారేసి వెళ్ళగొట్టమని మామయ్యతో చెప్పింది. మామయ్యే లేకుంటే నేనెప్పుడో చచ్చిపోయేదాన్ని. నేను చచ్చినా మామయ్య ఉన్నాడు. నీకు తెలిపేందుకు అన్న ధైర్యంతో చచ్చిపోయే బ్రతుకుతున్నాను.

నా కళ్ళముందే నీ పెళ్లి ఖాయపరిచింది. నీకింకా తెలియదు గదూ! ఆస్తి, అంతస్తూ ఉన్నవాళ్లేగాక ఇచ్చేవాళ్ళు కూడ.

నేనుండగా మరో పిల్లనెందుకు చూస్తున్నారంటే ఏం చెప్పిందో తెలుసా బావా! నీ గుండె నెందుకు చిదికించడం. నేనిక్కడ




అనేక యోగ్యతా పత్రములు పొందిన దివ్యౌషధం!

నెలకు రు 500 సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచర్ రు. 5, ఎలెక్ట్రిక్ గైడ రు. 10, వివాహజీవితం 100 బొమ్మలతో రు. 6, టైలరింగు మరియు కట్టింగు రు. 6, డ్రాయింగ్ & పెయింటింగ రు. 8, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో రు. 8, 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8, ట్రాన్సిస్టర్ రేడియో గైడు రు. 5, హిందీ స్వబోధిని రు. 5, సబ్బు తయారీ రు. 5, ఒక్కొక్కటి పోస్టేజి రు. 1—50

**ILFA BOOK DEPOT**
25 Aligarh.

జాలిమ్ లోషన్
గజ్జి, తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును
ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)
— APB / OCW / 77 —

ఆత్మ రక్షణకు
(లైసన్సు అవసరము లేనిది)
పోల్డింగు 50 షాట్సు ఆటోమెటిక్ పిస్టల్ దొంగలు భయమునుండి మరియు క్రూర మృగముల బారినుండి మిమ్ములను రక్షించుకొనుటకు, కాంతివంతమైన వెలుగును మరియు గొప్ప ధ్వని ఇచ్చును.




గన్ బ్లాక్ కలర్ ధర రు. 60/-మాత్రము. లెదర్ కేసు మరియు 100 షాట్సు ఉచితము. పోస్టేజి రు. 7/— అదనము. అదనపుషాట్సు వందకు రు. 5/—.

**GUNMETAL (India) [A.P.]**
Mahabir ganj, ALIGARH (U.P.)

**WHEN NATURE FAILS**

H New Super eight మరింతఎత్తు, పొడుగు కాగలరు (2మండి 8అం. వరకు పూచీ) విరూపొడుగు పెరగదలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైట్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great **name and meant for popular people.** I Phail (20 T. A. B. S.) Rs. 7.50 advance By M.O. 3 Phails(60Tabs) Rs. 15/- money order by advance.

M/S. VICTORIA COMMERCIAL COY,
**Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)**
Correspond in English (AMW/9/77)



ఎ.జి.స్
రింగ్ సోలిన్
తామర, చిడుము మరియు ఎక్జిమా
మున్నగు చర్మ వ్యాధులకు శ్రేష్ఠమైనది
**SAGSONS CHEMICAL CO.,**
**MADRAS-21**


# పిరికివాడు

పగిలిన గుండెతో ఎన్నాళ్లో ఉండలేను. బ్రతికివుండి నీ బాధ చూడలేను. గుంటూర్లో ఈ పుత్తరం చదువుతున్నావంటే నా చేయి కలపకున్నా, చేయి ఊపకున్నా నీ ప్రయాణం గడిచింది. రేపు నేనున్నా లేకున్నా నీ జీవితం గడపకమానదు. ఉత్తరం చూసి వెంటనే వచ్చేయకు. అత్తయ్య కల్పించిన కల్పితసత్యం నేనుంటే నీకు చెబుతుంది. కాబట్టి నేనుండను. ఆ అవసరంలేదని నీకు చెప్పకుండా ఉంటే నేను ధన్యజీవినే.

పద్మ.

గోపాల్ మనసులో గడ్డిపోచలాంటి ఆలోచనలు వృక్షాల్లా పెరగసాగాయి. గాలి దుమారంలోని ఎండిన గడ్డిపోచలా వణికిపోయాడు. అంతరార్థం ఏమిటో స్పష్టంగా చెప్పడంలేదు. హృదయం ఎన్నో సత్యాలను మథ్యపెడుతున్నది. 'అమ్మ చూసిన అమ్మాయిని ఎలా చేసుకుంటా ననుకున్నావు పద్మా! ఇంతేనా అర్థం చేసుకున్నది. నువ్వు నీ మామయ్య దగ్గరకు పోయినా ఫరవాలేదు — ఈ రోజు డ్యూటీలో జాయినయి ఈ సాయంకాలమే నిన్ను తీసుకువస్తాను. పిచ్చిది. ఎంత బాధ పడుతుందో' అనుకున్నాడు.

టైము అయింది. గబగబా హాస్పిటలు వైపు నడిచాడు.

ఫిజీషియన్ కన్సల్టింగ్ రూమ్‌లో కేసులు చూసి డెట్టాల్ వాటర్‌లో చేతులు కడుక్కుని, టవల్‌తో తుడుచుకున్నాడు. ఫోను రింగయింది. బాయ్ ఫోనెత్తి "సార్ మీకు ట్రంకాల్ వచ్చిం"దని అందిచ్చాడు. గోపాల్ ఆశ్చర్యపోతూనే అందుకున్నాడు.

"నాన్నగారా! ఆఁ! ఏమిటీ ?"

......................

"పద్మ చచ్చిపోయిందా ? ఎప్పుడు ? ఎలా ?"


......................

"నే నున్నప్పటికే చచ్చిపోయిందా! నో. నో. ఇట్సింపాసిబుల్ లేదు నాన్నా అలా జరగడానికి వీల్లేదు...తెలిపేందుకు ఎందుకింత ఆలస్యం చేసారు ? ట్రైన్లు సరిగా

ధర్మపథం.

# సంగ్రహ భాగవతం

బులుసు వేంకటరమణయ్య



వ్యాస పురాణాల్లో చాలా ప్రసిద్ధమైనది భాగవతం భాగవతంలోని కథలు చాలా వరకూ అందరికీ తెలిసే ఉంటాయి అందులో శ్రీమన్నారాయణుని అవతారా లన్నింటిని గురించీ ఉన్నా, శ్రీకృష్ణుని మహాత్మ్యమే ఎక్కువగా వర్ణింపబడింది. తక్కిన స్కంధాలన్నీ ఒక యెత్తు దశమస్కంధం ఒక యెత్తు. ఆ గ్రంథంలో సగం భాగం దశమస్కంధమే ఆక్రమించినది. అది శ్రీకృష్ణుని సమగ్ర చరిత్రను తెలుపుతుంది.

భాగవతమంటే శ్రీకృష్ణుని గురించిన గ్రంథమే అని అందరూ భావిస్తారు. ఆ చరిత్రను స్మరిస్తే పాపాలు నశిస్తాయని, పుణ్యం లభిస్తుందని మన ప్రాచీనుల అభిప్రాయం. ఆ శ్రీకృష్ణ కథను సంగ్రహంగా చెప్పే శ్లోకం యిది.

"ఆదౌ దేవకి దేవి గర్భ జననం గోపీగృహే వర్ధనం
మాయాపూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణం
కంసచ్ఛేదన కౌరవాది హననం కుంతీసుతాన్ పాలనం
ఏతద్భాగవతం పురాణకథితం శ్రీకృష్ణలీలామృతమ్."

"రాక్షసాంశగల రాజులు ప్రజలనుహింసిస్తూ భూమికి ఎంతో బరువుకాగా, ఆ భారాన్ని తగ్గించాలని భూదేవి విష్ణువును ప్రార్థించగా, ఆయన దేవకీదేవికి పుత్రుడై జన్మించాడు. క్రూరుడైన కంసుడు తన సోదరి దేవకీదేవి పుత్రులందరిని పుట్టిన వెంటనే చంపసాగాడు శ్రీకృష్ణుడు పుట్టిన వెంటనే తండ్రి వసుదేవుడు ఆ బాలుణ్ణి వ్రేపల్లెలోని యశోద ప్రక్కను పరుండబెట్టాడు శ్రీకృష్ణుడు గోకులంలోనే పెరిగాడు. తన్ను చంపడానికి వచ్చిన పూతన అనే రాక్షసిని పసిబిడ్డడుగా ఉన్నప్పుడే చంపాడు. గోపకులను బాధించడానికి ఇంద్రుడు రాళ్ళవాన కురిపింపగా, గోవర్ధన పర్వతం ఎత్తి, దానిక్రింద గోప కుటుంబాలకు ఆశ్రయం కల్పించి కాపాడినాడు. తన్ను చంపదలచిన కంసుణ్ణి సంహరించాడు. భారత యుద్ధంలో పాండవుల పక్షంచేరి కౌరవుల నందరినీ నశింపజేసి, కుంతీ కుమారులను కాపాడి, వారికి రాజ్యప్రాప్తి కలిగించాడు శ్రీకృష్ణుని లీలలలో ఇవి ముఖ్యమైనవి, వీనులకు అమృతప్రాయమైనవి" అని దీని అభిప్రాయం.

ఈ సంగ్రహ భాగవత శ్లోకం మనలో చాలా మంది పెద్దలకు తెలుసును. ప్రతిదినం భగవత్ప్రార్థనా శ్లోకాలు చదువుకునేటప్పుడు దీన్నికూడా పఠిస్తూ ఉంటారు.

దీన్ని చదివితే భాగవతాన్ని పూర్తిగా చదివినంత ఫలం లభిస్తుంది.

లేవా.. నే నొస్తున్నా"

ఫోన్ పెట్టేసి కుర్చీలో ధబీల్మని కూలబడ్డాడు.

అప్పుడే లోనికి వస్తున్న చీఫ్‌తో "చీఫ్! సజీవమనుకుని చచ్చిపోయిన శవాన్ని ముద్దు పెట్టుకుని, స్పర్శించి కూడ ఒక డాక్టర్ తెలుసుకోలేడంటారా?" అని అడిగాడు.

"అలాంటివాడు పిచ్చివాడన్నా కావాలి! లేదా గొప్ప ప్రేమికుడైనా కావాలి!" నిర్లిప్తంగా అన్నాడు చీఫ్.

"కాని...నేను ... నేను మాత్రం పిరికి వాణ్ణి" తల గోక్కున్నాడు పిచ్చిగా.

నవసాహితి వారి నవలా కల్పన



నవతరం ...... 7.00
తప్పెవరిది? ..... 7.00
తరంగాలు ..... 9.00
సజీవ స్మృతులు .... 10.00

పోల్కంపల్లి శాంతాదేవి
ప్రేమపూజారి ... 11.00
వరమాల ... 6.00
కర్పూరహారతి ... 7.00
పరిహారం ... 6.00

జి. ఎస్. సూరి
సిస్టర్ సుజాత ... 8.00
ఈ ఉత్తరానికి జవాబు లేదు 9.00

సంసారబంధం . 8.00
పొగమంచు .. 7.00
మహానంద ... 6.00
మనస్విని .. 6.00

పవని నిర్మల ప్రభావతి
దారులు-గమ్యాలు . . 6.00
నాలుగిళ్ళ లోగిలి . . . 6.00

తిరిగిరాని రైలు .. 6.00
కర్మసాక్షి .. 8.00

నవసాహితి బుక్ హౌస్ విజయవాడ-2

మీకు కావలసిన పుస్తకం ధర M.O. ద్వారా పంపండి.